# సాక్షి
## తూర్పుగోదావరి

శనివారం । 25 । మార్చి । 2023




### ఆరుదెంచిన మార్పు


వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యాశాఖలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. - వివరాలు 8లో▸



### అన్నదానానికి విరాళం

అయినవిల్లి: అయినవిల్లి విఘ్నేశ్వరుని ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి ఆనందవేలు దంపతులు(రాజమహేంద్రవరం) రూ.20.232 శుక్రవారం విరాళంగా అందజేశారు.

### డెల్టాలకు 6,250 క్యూసెక్కులు



ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి గోదావరి డెల్టా కాలువలకు శుక్రవారం 6,250 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. ఇందులో తూర్పు డెల్టాకు 1,850, మధ్య డెల్టాకు 1,200, పశ్చిమ డెల్టాకు 3,200 క్యూసెక్కులు వదిలారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం 6.75 అడుగులుగా ఉంది.

రాజమహేంద్రవరం
ఇఫ్తార్ - సెహరీ
(శుక్ర సాయంత్రం) (ఆది ఉదయం)
6:24 - 4:42

**రంజాన్ వేళలు**

## న్యూస్‌రీల్

### కుమ్మక్కు, వెన్నుపోటు రాజకీయాలలో చంద్రబాబు దిట్ట

ఎంపీ మార్గాని భరత్ రామ్



రాజమహేంద్రవరం సిటీ: వైఎస్సార్ సీపీలో గెలిచి టీడీపీకి ఓటువేసిన ఎమ్మెల్యేలపై పార్టీ నిర్ణయం తీసుకుందని ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడినట్లు అధిష్టానం గుర్తించిందన్నారు. చంద్రబాబు కుమ్మక్కు, వెన్నుపోటు రాజకీయాల్లో దిట్ట అన్నారు. తెలంగాణలో ఓటుకు నోటు ఘటనను ఇప్పటికీ ఎవరూ విస్మరించలేదని, అదే మాదిరిగా ఇప్పుడు ఏపీలో చంద్రబాబు కుట్ర చేశారని ధ్వజమెత్తారు. టీడీపీ అనుకుంటున్నట్లు ఇది ప్రజా విజయం కాదని, సంక్షేమ పథకాలు తీసుకుంటున్న ప్రజలు జగన్ పక్షానే ఉన్నారన్నారు. మొత్తం 21 ఎమ్మెల్సీ స్థానాలకు వైఎస్సార్ సీపీ 17 విజయం సాధిస్తే, టీడీపీ నాలుగు స్థానాల్లో మాత్రమే గెలిచిందన్నారు. అడ్డదారుల్లో అధికారం చేజిక్కించుకోవడం టీడీపీకే చెల్లిందన్నారు.

### 28న మెగా జాబ్‌మేళా

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): స్థానిక ఆర్ట్స్ కళాశాలలోని జవహర్ నాలెడ్జ్ సెంటర్‌లో ఈ నెల 28న మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నారు. ఈ మేరకు జిల్లా ఉపాధి కల్పనాధికారి కె.హరీష్ చంద్రప్రసాద్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎం.కొండలరావు, జేడీఎం కేశవ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. గ్రీన్‌టెక్ ఇండస్ట్రీస్, పరమేశు బయోటెక్, విజన్ డ్రగ్స్, అమరరాజా గ్రూప్, ఐసాన్, అపోలో ఫార్మసీ, డెక్కన్ ఫైన్ కెమికల్స్, వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇండియన్ డెయిరీ ఎక్విప్‌మెంట్ అండ్ ఫ్యాబ్రికేటర్స్, ముత్తూట్ ఫైనాన్స్, కీర్తన ఫైనాన్స్, పేటీఎం కంపెనీల ప్రతినిధులు హాజరవుతారన్నారు. ఈ సంస్థల్లో పనిచేయడానికి పీజీ, బీటెక్, ఫార్మసీ, డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటీఐ, ఇంటర్, పదో తరగతి పూర్తి చేసిన 19 ఏళ్ల నుంచి 29 ఏళ్ల వయసున్న అభ్యర్థులు అర్హులన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి నెలకు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకూ వేతనం ఉంటుందన్నారు. ఆసక్తి, అర్హత కలవారు ముందుగా తమ పూర్తి వివరాలతో ఎస్‌హెచ్‌ఓఆర్‌టీయుఆర్‌ఎల్.ఏటీ/హెచ్‌వోఎఫ్‌జేయూలో రిజిస్టర్ చేసుకుని నేరుగా ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు. ఉదయం 9 గంటలకు రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలోని జవహర్ నాలెడ్జ్ సెంటర్ వద్దకు రావాలన్నారు. మరిన్ని వివరాలకు 89198 68419, 95818 10049 నంబర్లను సంప్రదించాలన్నారు.

### నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి



డాక్టర్ వెంకటేశ్వరరావు, డీఎంఅండ్‌హెచ్‌ఓ

రాజమహేంద్రవరం రూరల్: పదో తరగతి పరీక్షల నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన నియమ, నిబంధనలను వైద్యసిబ్బంది తప్పనిసరిగా పాటించాలని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి (డీఎంఅండ్‌హెచ్‌ఓ) డాక్టర్ కె.వెంకటేశ్వరరావు ఆదేశించారు. బొమ్మూరులోని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యశిబిరం నిర్వహించే పరీక్షా కేంద్రానికి వైద్యసిబ్బంది అరగంట ముందుగా హాజరుకావాలన్నారు. పరీక్షల సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించరాదన్నారు. ఆయా పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ల వద్ద ఫోన్లను డిపాజిట్ చేసి, పరీక్ష పూర్తయిన తర్వాత తీసుకోవాలన్నారు. వైద్యశిబిరాల్లో ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, శానిటైజర్, థర్మల్ స్కానర్, మాస్కులు, ప్రథమ చికిత్స మందులు తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. రాజమహేంద్రవరం డివిజన్‌కు డాక్టర్ ఆదిత్య, కొవ్వూరు డివిజన్‌కు డాక్టర్ వెంకటేష్‌ను ప్రత్యేకాధికారులుగా నియమించామన్నారు.

### రేపు జోనల్ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు

కాకినాడ రూరల్: సర్పవరం జంక్షన్ వద్ద ఎస్‌ఆర్‌ఎంటీ మాల్ ఎదురుగా ఆంధ్రా బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం బాడీ బిల్డింగ్ పోటీలు జరగనున్నాయి. పోటీలకు విల్సన్ జిమ్ ఏర్పాట్లు చేసింది. ఇందులో విజేతలకు రూ.30 వేల నగదు బహుమతి అందించనున్నారు. శ్రీకాకుళం నుంచి విజయవాడ వరకు బాడీ బిల్డర్స్ ఈ పోటీల్లో పాల్గొంటున్నట్లు నిర్వాహకుడు విల్సన్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అతివల ఆర్థికాభివృద్ధికి ఆసరా..!

- స్వయం సహాయక సంఘాల మహిళలకు వరంగా 'వైఎస్సార్ ఆసరా' పథకం
- స్వశక్తితో ఎదిగేందుకు భరోసా
- చిరు వ్యాపారాలతో కుటుంబానికి అండ
- ఇప్పటికే రెండు విడతల్లో లబ్ధి
- నేడు మూడో విడత పంపిణీకి ఏర్పాట్లు



కిరాణా షాపు నిర్వహిస్తున్న సత్యవతి

సాక్షి, రాజమహేంద్రవరం: స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలన్నది సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పం. ఇతరులపై ఆధారపడకుండా స్వశక్తితో జీవించేలా ప్రోత్సహించేందుకు 'వైఎస్సార్ ఆసరా' పథకానికి రూపకల్పన చేశారు. సంఘాల్లో మహిళలు తీసుకున్న రుణాలను విడతల వారీగా మాఫీకి శ్రీకారం చుట్టారు. ఇప్పటి వరకు రెండు విడతల్లో రూ. 485 కోట్లు అక్కచెల్లెమ్మలకు అందజేశారు. తాజాగా శనివారం మూడో విడతలో రూ.276.33 కోట్లు రుణమాఫీ చేయనున్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను డీఆర్‌డీఏ అధికారులు పూర్తి చేశారు. ఆదివారం నుంచి ఆసరా సంబరాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు.

**ఉద్దేశం ఇదీ..**

సీఎం జగన్ ప్రతిపక్ష నేతగా పాదయాత్ర చేసిన సమయంలో తాను అధికారంలోకి వస్తే దశల వారీగా రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చారు. ఏప్రిల్ 11, 2019 నాటికి వారు తీసుకున్న రుణాలను ఎంతైతే అప్పు నిల్వ మిగిలి ఉంటుందో వాటిని నాలుగు విడతలుగా ఆయా సంఘాలకు చెల్లించేందుకు ఆసరా పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి రాగానే ఆచరణలోకి తీసుకొచ్చారు.

**జిల్లాలో ఇలా..**

జిల్లా వ్యాప్తంగా ఏడు నియోజకవర్గాల పరిధిలో 19 మండలాలున్నాయి. తొలి దశలో 27,297 సంఘాలకు రూ.241.98 కోట్లు, రెండో దశలో 27,417 సంఘాలకు రూ.244.04 కోట్ల ఆర్థిక ప్రయోజనం చేకూరింది. వైఎస్సార్ ఆసరా పథకంలో భాగంగా శనివారం మూడో విడత కింద జిల్లాలో 27,413 స్వయం సహాయక సంఘాలకు లబ్ధి చేకూరనుంది. రూ.276.33 కోట్ల నగదు మహిళల ఖాతాల్లో జమ కానుంది. సీఎం జగన్ నేరుగా బటన్ నొక్కి ప్రక్రియ ప్రారంభిస్తారు. పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం, అధికార యంత్రాంగం కృషి చేసింది. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా జాబితా రూపకల్పన చేశారు. సచివాలయాల వద్ద జాబితాను అందుబాటులో ఉంచారు. సభ్యులు చనిపోయినా నామినీ వివరాలు అధికారులకు అందజేస్తే పరిష్కరించి సొమ్ము అందజేసేలా చర్యలు తీసుకుంటారు.

**రేపటి నుంచి వారోత్సవాలు**

ఆదివారం నుంచి వాడవాడలా ఆసరా సంబరాలు నిర్వహించేందుకు డీఆర్‌డీఏ సన్నద్ధం చేస్తోంది. గ్రామం, మండల కేంద్రం, పట్టణం, నగరం మొదలు అన్ని ప్రాంతాల్లో 'గడప గడపకు ఆసరా' పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఈనెల 25 నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు ప్రజలకు, మహిళలకు వివరించనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున మహిళలకు చేస్తున్న ఆర్థిక సాయంపై అవగాహన కల్పించనున్నారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లూ చేశారు.

**టీడీపీ హయాంలో మోసం**

టీడీపీ ప్రభుత్వ హయాంలో మహిళా సంఘాలకు తీరని అన్యాయం జరిగింది. 2014 ఎన్నికలకు ముందు డ్వాక్రా రుణాలన్నీ మాఫీ చేస్తానని ప్రకటించారు. దీంతో మహిళలు రుణాలు చెల్లించలేదు. అనంతరం అధికారంలోకి వచ్చిన బాబు హామీ ఊసే ఎత్తలేదు. చేసేది లేక మహిళలు చేసిన అప్పుకు వడ్డీతో సహా చెల్లించాల్సిన దుస్థితి తలెత్తింది. అప్పుకోసం బ్యాంకర్ల ద్వారా వేధింపులకు గురయ్యారు. తిరిగి 2019 ఎన్నికల సమయంలో మహిళలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకునేందుకు బాబు కొత్త పన్నాగం పన్నారు. ఎన్నికల సమయంలో తాయిలాలుగా పసుపు–కుంకుమ కింద నగదు అందజేసి చేతులు దులుపుకొన్నారు. గ్రహించిన డ్వాక్రా మహిళలు ఎన్నికల్లో బాబును దూరం పెట్టారు. వైఎస్సార్ సీపీకి అధికారం కట్టబెట్టారు.

**స్వయం ఉపాధి దిశగా అడుగులు**

ప్రభుత్వం అందజేస్తున్న ఆసరా సొమ్ముతో మహిళలు స్వయం ఉపాధి దిశగా దృష్టి సారిస్తున్నారు. దీంతోపాటు స్త్రీనిధి ద్వారా వచ్చిన సొమ్మును జమ చేసుకుని పాడి పశువుల పెంపకం, కిరాణా దుకాణం, గుడ్లు విక్రయించడం, టెంట్లు అద్దెకు ఇస్తూ వచ్చిన డబ్బుతో కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలుస్తున్నారు.



రాజానగరం మండలం శ్రీరాంపురం గ్రామంలో పాడిపరిశ్రమతో ఉపాధి పొందుతున్న సంఘం సభ్యురాలు కోటి సరోజినితో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ అధికారులు (ఫైల్)

**విడతల వారీగా సంఘాలకు నిధుల(రూ.కోట్లలో) విడుదల ఇలా...**

| నియోజకవర్గం | మొదటివిడత | నిధులు | రెండోవిడత | నిధులు | మూడోవిడత | నిధులు |
|---|---|---|---|---|---|---|
| అనపర్తి | 3,984 | 35.25 | 4,000 | 35.55 | 3,999 | 35.38 |
| గోపాలపురం | 4,546 | 40.77 | 4,550 | 40.90 | 4,549 | 40.80 |
| జగ్గంపేట | 1,441 | 13.25 | 1,465 | 13.63 | 1,465 | 13.42 |
| కొవ్వూరు | 3,672 | 32.06 | 3,676 | 32.18 | 3,676 | 32.10 |
| నిడదవోలు | 4,269 | 42.06 | 4,269 | 42.05 | 4,269 | 42.04 |
| రాజమండ్రి అర్బన్ | | | | | 3,997 | 24.93 |
| రాజమండ్రి రూరల్ | 4,128 | 33.53 | 4,170 | 34.16 | 4,170 | 33.81 |
| రాజానగరం | 5,257 | 45.05 | 5,287 | 45.58 | 5,285 | 45.29 |

### జీవన ప్రమాణాల మెరుగుకు కృషి



మహిళల జీవన ప్రమాణాలు, ఆర్థిక ప్రగతి సాధించేందుకు ఆసరా పథకం ఎంతగానో దోహదం చేస్తుంది. రుణమాఫీ ద్వారా వచ్చే నగదుతో పాడి పరిశ్రమ, చిరు వ్యాపారాలను ప్రోత్సహిస్తున్నాం. స్వయం ఉపాధి పొందేలా అవగాహన కల్పిస్తున్నాం. ఫలితంగా మహిళలు కుటుంబ పోషణకు భర్తకు చేదోడుగా నిలుస్తున్నారు. ఇప్పటికే రెండు దశల్లో ఆసరా నిధులు విడుదలయ్యాయి. ఆసరా వారోత్సవాల సందర్భంగా అభ్యున్నతికి ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రతి గ్రామంలో వివరిస్తాం.

– ఎస్.సుభాషిణి, పీడీ డీఆర్‌డీఏ

### 10 వరకూ దరఖాస్తులకు అవకాశం

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): పేద విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్ల కేటాయింపునకు సంబంధించి దరఖాస్తులకు గడువు పొడిగించినట్టు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహం తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. 2023 –24 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలు, అనాథలు, హెచ్‌ఐవీ బాధితులు, వికలాంగులు, బలహీన వర్గాలు, షెడ్యూలు కులాలు, షెడ్యూల్ తెగల పిల్లలకు ఒకటో తరగతిలో ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం సీట్ల కేటాయింపు జరిగిందన్నారు. వీటి భర్తీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సీఎస్‌ఈ.ఏపీ.గవ్.ఇన్ వెబ్‌సైట్‌లో సమాచార బులెటిన్‌ను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. దరఖాస్తులను వచ్చేనెల 10వ తేదీలోగా వెబ్‌సైట్‌లో సమర్పించాలన్నారు. అడ్మిషన్ సమయంలో, ఆ తర్వాత సమస్యలను పరిష్కరించడానికి టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 14417ను సంప్రదించాలన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 22 నుంచి వచ్చేనెల 10 వరకు జరుగుతుందన్నారు. డేటా ద్వారా విద్యార్థి దరఖాస్తు అర్హత నిర్ధారణ వచ్చేనెల 13 నుంచి 17 వరకు, మొదటి లాటరీ తేదీ 18న, తిరిగి ఫలితాలు, విద్యార్థి అడ్మిషన్ కన్ఫర్మేషన్ 19 నుంచి 25వ తేదీ వరకు, రెండో లాటరీ 29న, తిరిగి ఫలితాలు, కన్ఫర్మేషన్ మే 1 నుంచి 5వ తేదీ వరకు జరుగుతాయన్నారు. హెల్ప్‌లైన్ నెంబర్లు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 వరకు పనిచేస్తాయన్నారు. మరిన్ని వివరాలకు కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ ఎంఎస్ఎన్.రాజును 99599 59346 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

### ప్రశాంతంగా ఆర్డీ కార్యాలయంలో కౌన్సెలింగ్

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): జోన్ 1,2 పరిధిలో వైద్య ఆరోగ్యశాఖలో చేపట్టిన ప్రమోషన్ కౌన్సెలింగ్ ప్రక్రియ శుక్రవారం ప్రశాంతంగా జరిగింది. తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల పరిధిలోనున్న హెల్త్ అసిస్టెంట్‌లకు హెల్త్ సూపర్‌వైజర్లుగా ప్రమోషన్ ఇస్తూ వైద్య ఆరోగ్యశాఖ ఆర్డీ పద్మ శశిధర్ కౌన్సెలింగ్ నిర్వహించారు. దీనిపై గురువారం రెండు యూనియన్ల మధ్య జరిగిన వివాదం చెలరేగడంతో కౌన్సెలింగ్ ప్రక్రియ వాయిదాపడిన సంగతి తెలిసిందే. డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ఆదేశాలతో శుక్రవారం తిరిగి కౌన్సెలింగ్ నిర్వహించారు.

### ● సాక్షి 15వ వార్షికోత్సవ వేళ



సాక్షి దినపత్రిక 15వ వార్షికోత్సవం రాజానగరం యూనిట్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సిబ్బంది పాల్గొని పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుని ఆనందం పంచుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ రీజినల్ మేనేజర్ ఎస్.రమేష్‌రెడ్డి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులతోపాటు సిబ్బంది పాల్గొన్నారు. - రాజానగరం

### సీతారాముల కల్యాణానికి కోటి గోటి తలంబ్రాలు

ప్రకాశం నగర్ (రాజమహేంద్రవరం): భద్రాచలంలో జరిగే సీతారాముల కల్యాణానికి ఈనెల 26న కోటి గోటి తలంబ్రాలు సమర్పిస్తామని కోటి గోటి తలంబ్రాలు నిర్వాహకుడు కల్యాణం అప్పారావు తెలిపారు. నాలుగు రాష్ట్రాలకు చెందిన వారు భక్తిశ్రద్ధలతో గోటితో తీసిన కోటి తలంబ్రాలకు శుక్రవారం రాజమహేంద్రవరం పుష్కర ఘాట్ వద్ద రామ అష్టోత్తర శతనామావళి పూజ, రామ గాయత్రి మంత్రహోమం నిర్వహించారు. అనంతరం కల్యాణం అప్పారావు మాట్లాడుతూ తలంబ్రాలను తీసుకుని ఈనెల 25న భద్రాచలం వెళుతున్నామన్నారు. 26న ఆలయంలో సమర్పిస్తామన్నారు. ఏప్రిల్ 4న ఒంటిమిట్ట కోదండ రాముడి కల్యాణానికి కోటి గోటి తలంబ్రాలు సమర్పిస్తామన్నారు. రామతత్వాన్ని ప్రచారం చేయడంలో భాగంగా కోటి గోటి తలంబ్రాల యజ్ఞం కొనసాగిస్తున్నట్లు తెలిపారు.



కోటి గోటి తలంబ్రాలకు పూజలు చేస్తున్న కల్యాణం అప్పారావు తదితరులు

### రూ.180 కోట్లతో కాకినాడ కార్పొరేషన్ బడ్జెట్

కాకినాడ: కాకినాడ నగరపాలక సంస్థకు సంబంధించి వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.180.06 కోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదించారు. నగరపాలక సంస్థ ప్రత్యేకాధికారి, కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా సమక్షంలో ఇటీవల జరిగిన సమావేశంలో కమిషనర్ రమేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో బడ్జెట్ ప్రతిపాదనలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ప్రారంభ నిల్వతో కలిపి 2023–24 ఆర్థిక సంవత్సరానికి 238.19 కోట్లను ఆదాయంగా చూపించారు. నగరపాలక సంస్థ సాధారణ నిధులతోపాటు గ్రాంట్లు ద్వారా రూ.95.23 కోట్లు మూలధన ఖర్చుగా ప్రతిపాదించారు. రూ.84.83 కోట్లను రెవెన్యూ ఖర్చుగా చూపించారు. రూ.62.50 కోట్లు మూల ధనం జమగా ప్రతిపాదించారు. రెవెన్యూ ద్వారా రూ.117.63 కోట్లు రాగలదని అంచనా వేశారు.

## క్షయ రహిత జిల్లా దిశగా అడుగులు



టీబీ అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ మాధవీలత

- కలెక్టర్ మాధవీలత
- రాజమహేంద్రవరంలో ర్యాలీ

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): క్షయ వ్యాధి రహిత జిల్లా దిశగా అడుగులు వేయడంలో ప్రజల మద్దతు, భాగస్వామ్యం అవసరమని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అన్నారు. ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా స్థానిక వై.జంక్షన్ నుంచి ఆనం కళాకేంద్రం వరకు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, అధికారులు, విద్యార్థినులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ టీబీ లక్షణాలు ఉన్నవాళ్లు డాక్టర్ వద్దకు వెళ్లి తగిన చికిత్స, ఆహారం తీసుకోవడం ద్వారా పూర్తి ఆరోగ్యవంతులు కావచ్చన్నారు. నిక్షయ మిత్రతో టీబీ బాధితులకు పోష్టికాహారం అందించే అవకాశం ఉందన్నారు. దీనిద్వారా ఒక రోగిని దత్తత తీసుకోవచ్చని, ఇందుకోసం రూ.4,200 అందజేస్తే, రాష్ట్ర ప్రభుత్వమే ఆ రోగికి ఆరునెలలు పోష్టికాహారం అందిస్తుందన్నారు. 94 మంది నిక్షయమిత్రల ద్వారా 524 మందిని దత్తత తీసుకుని బలవర్ధక ఆహారం అందిస్తున్నామన్నారు. అనంతరం జీఎస్‌ఎల్ నర్సింగ్ విద్యార్థినులు టీబీపై రూపొందించిన వీధి నాటిక అలరించింది. ర్యాలీలో డీఎంహెచ్‌వో డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ ఎన్.వసుంధర, డీపీవో జగదాంబ, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వడ్డీ రాయితీకి.. వారమే గడువు

- ఆస్తి పన్ను చెల్లింపుదారులకు ఆఫర్
- ఈ నెల 31వ తేదీతో ముగుస్తున్న గడువు
- గొల్లప్రోలులో గరిష్టంగా 80 శాతం వసూలు
- పిఠాపురంలో తక్కువగా 38.96 శాతం వసూలు
- మూడు జిల్లాల్లో రూ.145.43 కోట్లు బకాయిలు



రాజమహేంద్రవరం మునిసిపల్ కార్పొరేషన్ భవనం

**తూర్పుగోదావరి జిల్లాలో వసూలు వివరాలు (రూ.కోట్లలో)**

| మునిసిపాలిటీ | డిమాండ్ | వసూలు | బకాయి | వసూలు శాతం |
|---|---|---|---|---|
| రాజమహేంద్రవరం | 110.60 | 55.93 | 54.67 | 50.57 |
| నిడదవోలు | 7.37 | 4.04 | 3.33 | 54.82 |
| కొవ్వూరు | 3.40 | 2.43 | 0.97 | 71.47 |

కొవ్వూరు: మునిసిపాలిటీలలో పన్ను చెల్లింపుదారులకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ రాయితీ కల్పించింది. ఫలితంగా గడచిన పదిరోజుల నుంచి పన్ను చెల్లింపు వేగం పుంజుకుంది. వడ్డీ రాయితీ గడువు వారం రోజుల్లో ముగియనుంది. ఆస్తి(ఇంటి) పన్ను, ఖాళీ స్థలాల పన్నుల చెల్లింపుల్లో జాప్యం చేసిన వారి నుంచి అపరాధ రుసుము కింద రెండు శాతం వడ్డీతో కలిపి వసూలు చేస్తున్నారు. ఈ నెల 31వ తేదీ లోపు పాత,కొత్త బకాయిలు కలిపి చెల్లించిన వారిపై వడ్డీ భారాన్ని ఎత్తివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక మునిసిపాలిటీలు కొంతమేర ఆదాయం కోల్పోతున్నప్పటికీ పన్ను చెల్లింపుదారులపై ఆర్థిక భారం తగ్గించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. వాస్తవానికి ప్రభుత్వ నిర్ణయం కారణంగా ఒక్కో మునిసిపాలిటీ సరాసరి రూ.అరకోటికి పైగా వడ్డీ రూపంలో వదులు కోవాల్సి వస్తుంది. ఈ నెల 17వ తేదీ నుంచి వడ్డీ రాయితీ జీవో అమలులోకి వచ్చింది. గత ఏడాది పన్నుల వసూలులో రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో నిలిచిన కొవ్వూరు ఈ సారి 16వ స్థానంలో ఉంది. నెలాఖరుకు టాప్ టెన్‌లో ఉంటామని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లా 51.41శాతం, కాకినాడ 58.02 శాతం, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 58.49శాతం వంతున పన్నులు వసూలయ్యాయి. ఈ మూడు జిల్లాల్లో ఇంకా రూ.145.43 కోట్ల మేర పన్ను బకాయి వసూలు కావాల్సి ఉంది.

**ఎనిమిదో రోజుల్లో రూ.32 కోట్లు వసూలు**

మునిసిపాలిటీల్లో వడ్డీ రాయితీపై అధికారులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్ ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయి. రాజమహేంద్రవరం రీజియన్‌లో 8 రోజుల్లో (శుక్రవారం సాయంత్రానికి) ఏకంగా రూ.31.94 కోట్లు వసూలైంది. ఇందులో తూర్పుగోదావరి జిల్లాలో గరిష్టంగా రూ.6.03కోట్లు వసూలైంది. కాకినాడ జిల్లాలో రూ.3.31కోట్లు, కోనసీమ జిల్లాలో రూ.1.75కోట్లు రికార్డు స్థాయిలో వసూలైనట్లు అధికారులు చెబుతున్నారు.

**గొల్లప్రోలు టాప్**

కాకినాడ జిల్లా గొల్లప్రోలు మునిసిపాలిటీ 80 శాతం వసూలుతో ప్రథమ స్థానంలో ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిదో స్థానంలో నిలిచింది. ముమ్మిడివరం 71.71శాతం, కొవ్వూరు 71.47 శాతంతో తర్వాత స్థానాల్లో ఉన్నాయి. పిఠాపురం మునిసిపాలిటీలో కనిష్టంగా 38.96 శాతం మాత్రమే వసూలైంది. కాకినాడ 40.42 శాతం, రామచంద్రపురం 44.12శాతంతో తర్వాత స్థానాల్లో ఉన్నాయి. ఈ నెలాఖరుకు వసూలును బట్టి ర్యాంకింగ్ తేలుతుంది.

### పన్ను వసూళ్లు పుంజుకున్నాయి



రాజమహేంద్రవరం రీజియన్‌లో పన్నుల వసూళ్లు పుంజుకున్నాయి. వడ్డీ రాయితీ కల్పించడంతో భాగానే స్పందిస్తున్నారు. రాయితీపై విస్తృతంగా ప్రచారం చేస్తూ అవగాహన కల్పిస్తున్నాం. వార్డు సచివాలయాలు, మునిసిపల్ కార్యాలయంలో, పురసేవా యాప్, సీడీఎంఏ.ఏపీ.జీవోవీటీ.ఇన్ వెబ్‌సైట్ ద్వారాగానీ పన్నులు చెల్లించ వచ్చు.

– ఎస్‌వీవీ సత్యనారాయణరావు, మునిసిపల్ రీజనల్ డైరెక్టర్,రాజమహేంద్రవరం

## క్లుప్తంగా

### వరద బాధితుల్ని రక్షించడంపై శిక్షణ



మునిగిపోతున్న వారిని ఎలా రక్షించాలో చూపిస్తున్న ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది

**సామర్లకోట:** వరదల్లో చిక్కుకున్న వారిని ఏ విధంగా రక్షించాల్లో ఆపద మిత్రలకు ఎస్‌డీఆర్ ఎఫ్ సిబ్బంది కళ్లకు కట్టినట్లు చూపించారు. తూర్పుగోదావరి, అనకాపల్లి జిల్లాలకు చెందిన 80 మంది ఆపద మిత్రలకు స్థానిక విస్తరణ శిక్షణ కేంద్రంలో శిక్షణ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దీంట్లో భాగంగా శనివారం మండల పరిధిలోని అచ్చంపేట పంచాయతీ చెరువు వద్ద ఫీల్డ్ విజిట్ విపత్తుల నివారణ సంస్థ జిల్లా ప్రాజెక్టు మేనేజరు కిరణ్మయి ఆధ్వర్యంలో చెరువులో మునిగిపోతున్నవారిని బోటు, తాళ్ల సహాయంతో ఏవిధంగా రక్షించాలో లైవ్ డెమో చూపించారు. నీటిలో మునిగిన వ్యక్తుల్ని బయటకు తీశాక ప్రథమ చికిత్స ఎలా చేయాలో నేర్పించారు. ఈ సందర్భంగా కిరణ్మయి మాట్లాడుతూ తుపాన్లు, వరదలొచ్చినపుడు మత్స్యశాఖ సహకారం ఎక్కువగా అవసరమవుతుంది కనుక సంబంధిత అధికారులకు ఆపద మిత్రలు సమాచారం తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌డీఆర్‌ఎఫ్ ప్రతినిధి హరాచంద్ కుమార్, ఈటీసీ ఫ్యాకల్టీలు ఎంఎస్ఎన్ రెడ్డి, నిహారిక, ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది డి.శివకుమార్, జి.దినేష్, ఎం.శ్రీనివాసరావు, ఈవీ రమణ, కేఎస్ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

### ఆదివారం రిజిస్ట్రేషన్లు చేస్తాం

రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ నాగలక్ష్మి

**కాకినాడ లీగల్:** ఉమ్మడి జిల్లాలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలతో పాటు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాలు ఈ నెల 26వ తేదీ (ఆదివారం) పనిచేయాలని రాష్ట్ర ఐజీ వద్ద ఉత్తర్వులు పంపారని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్(డీఐజీ) ఎ.నాగలక్ష్మి శుక్రవారం తెలిపారు. ఆదివారం సెలవు అయినప్పటికీ ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కార్యాలయాలు పని చేస్తాయన్నారు. ఆ రోజు రిజిస్ట్రేషన్ చేయించుకునే వారి కోసం భారతీయ స్టేట్‌బ్యాంక్ (ఎస్‌బీఐ) బ్రాంచీలు కొన్ని జిల్లాలో పనిచేస్తున్నాయని, వారు చలానా బ్యాంక్ ద్వారాగాని, ఆన్‌లైన్ లోగాని చెల్లించి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చు అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలిని డీఐజీ కోరారు.

# ఆరుదెంచిన మార్పు

- ఈ ఏడాది పది పబ్లిక్ పరీక్షల్లో సంస్కరణలు
- 11 నుంచి ఆరు పేపర్లకు కుదింపు
- ప్రతి సబ్జెక్టుకు 100 వంతున మార్కులు



**రాయవరం: వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన** నాటి నుంచి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యాశాఖలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. మనబడి నాడు–నేడు, జగనన్న అమ్మ ఒడి, ఒకటో తరగతి నుంచే ఇంగ్లిషు మీడియం, సీబీఎస్ఈ, పాఠశాలల్లోనే జూనియర్ కళాశాలల ఏర్పాటు ఇలా పలు నూతన సంస్కరణలకు నాంది పలికారు. తాజాగా పది పబ్లిక్ పరీక్షల్లో చేపట్టిన సంస్కరణలు ఈ విద్యా సంవత్సరం నుంచే అమలు కానున్నాయి. సీబీఎస్ఈ తరహాలోనే పబ్లిక్ పరీక్షలు నిర్వహించే క్రమంలో భాగంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ఆరు పేపర్లకు కుదించారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుని పబ్లిక్ పరీక్షలు ఏ విధానంలో నిర్వహిస్తారనే గందరగోళానికి ఫుల్‌స్టాప్ పెట్టడం ప్రభుత్వం ముందుచూపునకు, చిత్తశుద్ధికి నిదర్శనంగా చెప్పవచ్చు.

**గతంలో ఇలా..**

పదవ తరగతిలో కొన్నేళ్లుగా 11 పేపర్లను నిర్వహించారు. హిందీ మినహా తెలుగు, ఇంగ్లిషు, గణితం, సోషల్ సబ్జెక్టుల్లో ప్రతి సబ్జెక్టుకు 50 మార్కుల వంతున రెండు పేపర్లు నిర్వహించేవారు. సైన్సులో ఫిజికల్ సైన్స్, బయాలజీ సబ్జెక్టుకు 50 మార్కుల వంతున రెండు పేపర్లు ఉండేవి. ఒక్కో పరీక్షను **ఒక్కో రోజు వంతున 11 రోజుల పాటు పరీక్షలు నిర్వహించేవారు. కరోనా ప్రభావంతో 2019–20, 2020–21 విద్యా సంవత్సరాల్లో పబ్లిక్ పరీక్షలను రద్దు చేశారు. కరోనా తీవ్రత తగ్గడంతో 2021–22 విద్యా సంవత్సరంలో పబ్లిక్ పరీక్షలు నిర్వహించ**గా, 11 పేపర్లను ఏడు పేపర్లకు కుదించారు. తెలుగు, హిందీ, ఇంగ్లిషు, గణితం, సోషల్ సబ్జెక్టులకు ఒక్కో పేపరుకు 100 మార్కులకు వంతున పరీక్ష నిర్వహించగా, ఫిజికల్ సైన్స్, బయాలజీ పేపర్లను ఒక్కో పేపరును 50 మార్కుల వంతున నిర్వహించారు.

**ఈ ఏడాది పరీక్షలు ఇలా..**

2022–23 విద్యా సంవత్సరంలో పది పబ్లిక్ పరీక్షలను ఆరు పేపర్లకు కుదించారు. తెలుగు, హిందీ, **ఇంగ్లిషు, గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టుల్లో ఒక్కో సబ్జెక్టుకు 100 మార్కులకు పేపరు నిర్వహిస్తున్నారు. సైన్స్ సబ్జెక్టులో మాత్రం ఫిజికల్ సైన్స్, బయాలజీ సబ్జెక్టులకు సంబంధించి ఒకే ప్రశ్నాపత్రం ఇస్తారు. అయితే జవాబులు మాత్రం** వేర్వేరు సమాధాన పత్రాల బుక్‌లెట్స్‌లో రాయాల్సి ఉంటుంది. పీఎస్, బయాలజీ జవాబు పత్రాలను సంబంధిత ఉపాధ్యాయులు మూల్యాంకనం చేయడానికి వీలుగా ఇలా వేర్వేరు జవాబు పత్రాల్లో రాయిస్తారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించి, పరీక్షల పట్ల ఉన్న భయాన్ని పోగొడుతుందని విద్యావేత్తలు భావిస్తున్నారు.

**గ్రేడ్ పాయింట్ల తొలగింపు**

గ్రేడ్ పాయింట్ల విధానంలో జరుగుతున్న అనర్థాలను దృష్టిలో ఉంచుకున్న ప్రభుత్వం ఆ విధానానికి స్వస్తి పలికింది. గ్రేడ్ పాయింట్ల వల్ల విద్యార్థులకు ఉన్నత చదువుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్న విమర్శలున్నాయి. ఇటీవల ట్రిపుల్ ఐటీ కళాశాలల్లో చేరేందుకు గ్రేడ్ల ఆధారంగా సీట్లు కేటాయించడానికి అధికారులు అవస్థలు ఎదుర్కొన్నారు. గతంలో ఉన్న పరీక్షా సమయాన్ని కూడా ప్రభుత్వం మార్పు చేసింది. గతంలో ఈ సమయం మూడు గంటలు ఉండగా, ఇప్పుడు 15 నిమిషాలు పెంచారు. ఈ 15 నిమిషాల వ్యవధిలో ప్రశ్నపత్రం చదవడానికి, రాసిన సమాధానాలు సరిచూసుకోవడానికి వీలవుతుంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 70,085 మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరు కానున్నారు.

**ఆ విధానానికి సన్నద్ధం చేశాం**



పది పబ్లిక్ పరీక్షల్లో ఆరు పరీక్షలు ఉండడం వల్ల విద్యార్థులపై ఒత్తిడి తగ్గుతుంది. ప్రస్తుతం నిర్వహించే 100 మార్కుల పేపరు మోడల్‌కు అనుగుణంగా విద్యార్థులను సన్నద్ధం చేశాం. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి విద్యార్థులకు అవగాహన కల్పించాం.

– మోకా ప్రకాష్, జీహెచ్‌ఎం, జెడ్పీహెచ్‌ఎస్, తొండవరం, అంబాజీపేట మండలం

**అంచనా వేసేందుకు వీలు**



పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ఆరు పేపర్లలో నిర్వహించడం ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మకమైన నిర్ణయం. 100 మార్కులకు ఒకటే పేపరు నిర్వహించడం వలన విద్యార్థుల్లో భయాందోళనలు తగ్గుతాయి. విద్యార్థుల అకడమిక్ స్థాయిని కచ్చితంగా అంచనా వేయడానికి వీలుంటుంది.

– కేవీ రమణారావు, జీహెచ్‌ఎం, జెడ్పీహెచ్‌ఎస్, పాతతుంగపాడు, రాజానగరం మండలం

**ఒత్తిడికి గురి కాకుండా ఉండేందుకు**



విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా రోజు విడిచి రోజు పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వ పరీక్షల విభాగం చర్యలు తీసుకుంది. 2024–25లో సీబీఎస్ఈ విధానంలో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు సన్నద్ధం చేసే చర్యల్లో భాగంగానే ఈ విద్యా సంవత్సరం నుంచి పది పరీక్షల్లో ఆరు పేపర్లను ప్రభుత్వం ప్రవేశ పెట్టింది.

– జి.నాగమణి, ఆర్‌జేడీ, పాఠశాల విద్యాశాఖ, కాకినాడ

## జగన్ సీఎం కావడం ప్రజల అదృష్టం

ఉభయగోదావరి జిల్లాల యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి జక్కంపూడి గణేష్



రక్తదానం చేస్తున్న జక్కంపూడి గణేష్, దాడిశెట్టి శ్రీనివాస్

**తుని రూరల్:** పేద ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాలు అమలు చేసే వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం రాష్ట్ర ప్రజల అదృష్టమని వైఎస్సార్ సీపీ యువజన విభాగం ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల జోనల్ ఇన్‌చార్జి జక్కంపూడి గణేష్ అన్నారు. శుక్రవారం తునిలో మంత్రి దాడిశెట్టి రాజా జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య, రక్త, అవయవ దాన శిబిరాలలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జక్కంపూడి గణేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ చిన్న సంఘటన జరిగినా చంద్రబాబు నాయుడికి, నారా లోకేష్‌కు అనుకూలంగా మీడియా విస్తృత ప్రచారం చేస్తోందన్నారు. అటువంటి తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు వైఎస్సార్ సీపీ సైనికులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పార్టీ బలోపేతానికి యువత నిరంతరం కృషి చేయాలన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు యువజన విభాగం సమష్టిగా ఐక్యతతో పని చేయాలన్నారు. ప్రభుత్వం అములు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో విస్తతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. యువతను చైతన్యం చేసేందుకు ఉభయగోదావరి జిల్లాల్లో పర్యటిస్తున్నట్టు తెలిపారు. అంతకుముందు రాజానగరం నుంచి తుని చేరుకున్న జక్కంపూడి గణేష్‌కు యువజన విభాగం నాయకుడు దాడిశెట్టి శ్రీనివాస్, నియోజకవర్గ యువత అధ్యక్షుడు ఏలూరి బాలు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఆర్టీసీ కాంప్లెక్స్ సెంటర్ నుంచి సాయివేదిక వరకు యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మాకినీడి బాబు, ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు పోతుల లక్ష్మణ్, వక్ఫ్‌బోర్డు జిల్లా వైస్ చైర్మన్ షేక్ ఖ్వాజా పాల్గొన్నారు.

## సీఆర్‌సీ ప్రోత్సాహం ఎనలేనిది

- సినీనటుడు తనికెళ్ల భరణి
- చివరి రోజు ఆకట్టుకున్న నాటికలు

**రావులపాలెం:** భారతీయ సంస్కృతులను, సంప్రదాయాలను నేటి తరానికి అందించాలనే సంకల్పంతో కాస్మోపాలిటన్ రిక్రియేషన్ క్లబ్ (సీఆర్‌సీ) ఆధ్వర్యంలో నాటక రంగానికి అందిస్తున్న ప్రోత్సాహం ఎనలేదని పరిషత్ గౌరవ అధ్యక్షుడు, సినీనటుడు తనికెళ్ల భరణి అన్నారు. సీఆర్‌సీ కళావేదికలో నిర్వహిస్తున్న 23వ ఉగాది జాతీయ తెలుగు నాటికల పోటీలు విశేషంగా అలరిస్తున్నాయి. చివరి రోజు శుక్రవారం నాటికలను వీక్షించేందుకు సినీనటులు శుభలేక సుధాకర్, కృష్ణ భగవాన్, కోట శంకరరావు, గౌతంరాజు, నైనా, కృష్ణ చైతన్య, తదితరులు హాజరయ్యారు. మూడో రోజు విజయవాడ యంగ్ థియేటర్ ఆర్గనైజేషన్ వారి ''అతడు అడవిని జయించాడు'' నాటిక, విశాఖపట్నం తెలుగు కళాసమితి వారి ''నిశ్శబ్దమా నీ ఖరీదెంత'' నాటిక, సీఆర్‌సీ ప్రత్యేక ప్రదర్శన, అనంతరం బహుమతి ప్రదానోత్సవం జరిగాయి. ఏర్పాట్లను సీఆర్‌సీ అధ్యక్షుడు తాడి నాగమోహనరెడ్డి, కార్యదర్శి కర్రి అశోక్‌రెడ్డి, నాటక కళాపరిషత్ డైరెక్టర్ కె.సూర్య, పరిషత్ పర్యవేక్షణ డైరెక్టర్ వెలగల సతీష్‌రెడ్డి, డైరెక్టర్లు సీహెచ్ గోపాలకష్ణ, కొవ్వూరి నరేష్‌కుమార్‌రెడ్డి, పడాల సత్యనారాయణరెడ్డి, మల్లిడి ఆంజనేయరెడ్డి, చిర్ల కనికిరెడ్డి, నల్లమిల్లి వీర్రాఘవరెడ్డి పర్యవేక్షించారు.

**అతడు అడవిని జయించాడు**

నమ్ముకున్న వారిని రక్షించడం నాయకుడి లక్షణం, బాధ్యత. నేటి రాజకీయ వ్యవస్థలో ఆ లక్షణం పూర్తిగా మృగ్యమైపోయింది. కానీ మృగాలతో నిండి ఉన్న అరణ్యంలో సంచరించిన తన పెంపుడు పందిని కాపాడుకున్న ఒక ముసలివాడి పోరాటం ఈ రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలుస్తుంది. నాయకత్వం అంటే ఏంటి, తనని నమ్ముకున్న వాళ్లని రక్షించడం అంటే ఏంటో, చదువు జ్ఞానం లేని ప్రపంచం తెలియని ఆ ముసలివాడు చూపిస్తాడు. అదే అతడు అడవిని జయించాడు నాటిక. మంచి సందేశాత్మకంగా ప్రదర్శించారు.



అతడు అడవిని జయించాడు నాటికలో సన్నివేశం



అతడు అడవిని జయించాడు నాటికకు పారితోషికం అందిస్తున్న సినీనటుడు తనికెళ్ల భరణి తదితరులు

**నిశ్శబ్దమా నీ ఖరీదెంత?**

వివాహేతర సంబంధం నేరం కాదని చట్ట ప్రకారం ఎవరిని శిక్షించేది లేదని ఉన్నత న్యాయస్థానం ఐపీసీ నుంచి 497 సెక్షన్‌ను తొలగించింది. దీంతో కళ్ల ముందు భార్యాభర్త ఎవరినైనా సరే మరొకరితో సంబంధం ఏర్పరచుకుంటే శిక్షించలేని నిస్సహాయత ఏర్పడింది. కావాలంటే ఈ కారణంగా విడాకులు ఇచ్చుకునే వెసులుబాటు కల్పించింది. మరి నైతిక విలువల మాటేంటి?, వివాహ వ్యవస్థ పవిత్రత మాటేంటి?, మరి ఈ వివాహేతర సంబంధాల సంఘర్షణలో నలిగిపోతున్న పిల్లల భవిష్యత్తు ఏంటి? అనే అంశాలను నిశ్శబ్దమా నీ ఖరీదెంత నాటికలో వివరించారు.

సెపక్ తక్రాలో

## కాంస్య పతకం



పతకం సాధించిన క్రీడాకారులు

**అమలాపురం రూరల్:** కర్నూల్ జిల్లా నందికొట్కూరులో జరిగిన 33వ రాష్ట్రస్థాయి సీనియర్ సెపక్ తక్రా మెన్ అండ్ ఉమెన్ చాంపియన్ పోటీల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా క్రీడాకారులు కాంస్య పతకం సాధించారు. పతకం సాధించిన జట్టును, కోచ్ యండ్రా గౌతమ్‌ను జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ సభ్యుడు మునగల మణ్యం, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి వాసంశెట్టి సుభాష్, వైఎస్సార్ సీపీ నాయకుల ముట్టపర్తి మురళీకృష్ణ చెల్లుబోయిన శ్రీనివాసరావు, కౌన్సిలర్ దొమ్మేటి రాము, ఆర్‌కే రమేష్, జీవీ బాబులు క్రీడాకారులను అభినందించారు.

## పరీక్ష రాశారు.. ప్రతిభ చూపారు

ఎన్‌ఎంఎంఎస్ ఫలితాలు విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం

**రాయవరం:** ఆర్థికంగా వెనుకబడిన, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో నిర్వహించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్‌ఎంఎంఎస్) ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. ఈ ఏడాది కూడా ఉపకార వేతనాలకు అర్హత పొందేందుకు నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి 465 మంది విద్యార్థులు ప్రాథమికంగా అర్హత సాధించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 5వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించగా, 9,124 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు నాలుగేళ్ల పాటు(తొమ్మిదవ తరగతి నుంచి ఇంటర్మీడియెట్ పూర్తయ్యే వరకు) ఆర్థిక సాయాన్ని కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది. అర్హత పొందిన వారికి నెలకు రూ.1,000 వంతున ఏడాదికి రూ.12వేలు ఉపకార వేతనం ఇస్తారు.

**జిల్లాల వారీగా పరీక్ష రాసిన విద్యార్థులు, అర్హత పొందినవారు**

| జిల్లా | పరీక్షా కేంద్రాలు | విద్యార్థులు | అర్హత పొందిన వారు |
|---|---|---|---|
| కోనసీమ | 15 | 3,018 | 143 |
| కాకినాడ | 15 | 3,667 | 174 |
| తూర్పుగోదావరి | 11 | 2,439 | 148 |
| మొత్తం | 41 | 9,498 | 465 |

## క్రైం కార్నర్..

### రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడి మృతి

**కొవ్వూరు:** రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగీతం కామేశ్వరరావు (69) శుక్రవారం మృతి చెందినట్లు ఎస్సై జి.సతీష్ తెలిపారు. ఈ నెల 23వ తేదీన సీతంపేట గ్రామంలో సైకిల్‌పై వెళుతున్న కామేశ్వరరావును వెనుక నుంచి కారు వెనుక ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారన్నారు. మృతుడి కుమారుడు సంగీతం చిన వెంకటరత్నం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారని అన్నారు. మృతుడి కామేశ్వరరావు సీతంపేట గ్రామానికి చెందినవాడన్నారు.

### ఉరి వేసుకుని యువకుడి మృతి

**తాళ్లరేవు:** మండల పరిధిలోని నీలపల్లి గ్రామంలో మల్లాడి బాబి(18) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు కోరంగి ఎస్సై పి.శ్రీనివాసకుమార్ శుక్రవారం తెలిపారు. స్థానిక చెక్‌పోస్టు సెంటర్‌కు చెందిన బాబి తండ్రి మృతి చెందడంతో వేటకు వెళ్లి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అయితే డ్రగ్స్, మద్యానికి అలవాటు పడిన బాబి 10 రోజులుగా అధికంగా మద్యం సేవిస్తుండడంతో తల్లి మందలించింది. ఈ నేపథ్యంలో తల్లి బయటకు వెళ్లిన సమయంలో ఇంటి దూలానికి ఉన్న ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసకుమార్ తెలిపారు.

### ఇరు వర్గాల గొడవల్లో ఏడుగురిపై కేసు

**అయినవిల్లి:** మండలంలోని తొత్తరమూడి నెల్లివారిపేటలోని రెండు వర్గాల మధ్య గొడవ జరిగింది. శుక్రవారం ఈ కేసులో ఇరువర్గాల్లోని ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్.నాగేశ్వరరావు తెలిపారు. దీనికి సంబంధించి ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఓ రైతు కొబ్బరితోటలో కొబ్బరి కాయలు తీసుకునే విషయంలో తొత్తరమూడి నెల్లివారిపేటకు చెందిన నెల్లి మంగాదేవి, నేదునూరి బుజ్జిబాబుల మధ్య గొడవ జరిగింది. వీరు ఇచ్చిన ఫిర్యాదులపై మంగాదేవి భర్త సత్యనారాయణ, ఆమె కుమార్తె, అల్లుడి పైన, బుజ్జిబాబు, మార్తమ్మ, రామలక్ష్మిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### కనదుర్గాదేవి ఆలయంలో చోరీ

వెండి కిరీటం, అభయ హస్తం, 4గ్రాముల బంగారం అపహరణ

**కొత్తపల్లి:** మండలంలోని శ్రీరాంపురంలో వేంచేసియున్న శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో శుక్రవారం తెల్లవారు జామున చోరీ జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కనకదుర్గాదేవి ఆలయంలో అమ్మవారికి అలంకరించిన సుమారు కేజీ బరువు గల వెండి కిరీటం, అభయ హస్తం, చుట్లు, 4గ్రాముల బంగారు శతమానాలు, డిబ్బీలో ఉన్న సొమ్ము చోరీ అయింది. ఉదయం ఆలయంలో పూజ నిర్వహించేందుకు భక్తులు రాగా అమ్మవారి తలుపులు తెరిచి ఉండడంతో చోరీ జరిగినట్లు గుర్తించారు. కమిటీ సభ్యులు ఫిర్యాదు చేయడంతో పిఠాపురం సీఐ ఆర్‌కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాగ్‌స్క్వాడ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించింది. దీనిపై ఎస్సై రామలింగేశ్వరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## అటెన్షన్

- పది పరీక్షలకు ప్రారంభమైన కౌంట్‌డౌన్
- స్టోరేజ్ పాయింట్లకు తొలి విడత ప్రశ్నాపత్రాలు



కాకినాడ నుంచి స్టోరేజ్ పాయింట్లకు పేపర్ల పంపిణీని పరిశీలిస్తున్న డీఈవో అన్నపూర్ణ, ఏసీ రాజశేఖర్, డీసీఈబీ సెక్రటరీ వెంకట్రావు

**రాయవరం:** మరో తొమ్మిది రోజుల్లో పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్షలు దగ్గర పడుతుండడంతో విద్యార్థులు, వారి తల్లితండ్రులు, ఉపాధ్యాయులతో పాటు విద్యాశాఖాధికారులకు కూడా టెన్షన్ మొదలైంది. మెరుగైన ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులను జిల్లా విద్యాశాఖాధికారులు పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు.

**373 పరీక్షా కేంద్రాలు..**

వచ్చే నెల నుంచి ప్రారంభమయ్యే పది పరీక్షలు రాసే విద్యార్థులకు 373 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాజమహేంద్రవరం, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో పోలీస్ స్టేషన్‌కు దగ్గర్లో 257 పరీక్షా కేంద్రాలు ('బి' సెంటర్లు) ఉన్నాయి. పోలీస్ స్టేషన్‌కు ఎనిమిది కిలోమీటర్ల పైబడి 116 పరీక్షా కేంద్రాలు ('సి' సెంటర్లు') ఉన్నాయి. ఈ కేంద్రాల్లో 77,085 మంది రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. 373 పరీక్షా కేంద్రాలకు అవసరమైన చీఫ్ సూపరింటెండెంట్లతో పాటు డిపార్ట్‌మెంట్ అధికారులు, ఏడీవోల నియామకాలు చేపట్టి, ఒక రోజు శిక్షణ కూడా ఇచ్చారు.

**పటిష్టమైన బందోబస్తుతో..**

జిల్లా కేంద్రమైన కాకినాడ నుంచి 24 స్టోరేజ్ పాయింట్లకు శుక్రవారం సెట్–1, సెట్–2 పరీక్ష పేపర్ల తరలింపు ప్రక్రియ చేపట్టారు. కోనసీమ జిల్లాలో 24 స్టోరేజ్ పాయింట్లకు సెట్–1 పేపర్లు చేరుకోగా, స్టోరేజ్ పాయింట్లలో భద్రపరుస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లాలోని 22 స్టోరేజ్ పాయింట్లకు సెట్–1 పేపర్లు చేరుకున్నాయి. సెట్–2 పేపర్లు శనివారం జిల్లా కేంద్రానికి చేరుకోనున్నాయని, వాటిని పటిష్టమైన బందోబస్తుతో స్టోరేజ్ పాయింట్లకు తరలిస్తున్నట్లు జిల్లా స్థాయి విద్యాశాఖాధికారులు తెలిపారు.

## రాము కుటుంబాన్ని ఆదుకుంటాం

రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్



తొండంగిలో మృతుడు రాము కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్‌ప్రసాద్

**తొండంగి:** శృంగవక్షంలో అమ్మవారి జాతర సందర్భంగా ఇటీవల జరిగిన ఘర్షణల్లో మృతిచెందిన నడిపల్లి రాము కుటుంబాన్ని ప్రభుత్వం పరంగా అన్ని విధాలా ఆదుకుంటామని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎం.విక్టర్‌ప్రసాద్ చెప్పారు. శుక్రవారం తొండంగి మండలంలోని శృంగవృక్షం, తొండంగి గ్రామాల్లో కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అడిషనల్ ఎస్పీ పి.శ్రీనివాస్ తదితరులతో కలిసి ఆయన పర్యటించారు. తొండంగిలో మృతుని ఇంటికి వెళ్లి పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులు అధైర్యపడొద్దని, తాము అండగా ఉంటామన్నారు. కేసుకు సంబంధించి నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపేందుకు బాధ్యతతో ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. ఓ అమాయకుడిపై దాడి చేయడం దారుణమని, దాడితో సంబంధమున్న అందరిపైనా కేసు నమోదు చేసి, అరెస్టు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం బాధితులకు అందాల్సిన పరిహారానికి అదనంగా పరిహారం అందించేలా ప్రభుత్వానికి సిఫారసు చేస్తామన్నారు. దాడిలో గాయపడిన వారికి పరిహారం అందించేలా ప్రభుత్వానికి సిఫార్సు చేయనున్నట్లు విక్టర్ ప్రసాద్ వెల్లడించారు. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ చట్టం పరిధిలో బాధిత కుటుంబానికి అందాల్సిన పరిహారం రెండు, మూడు రోజుల్లో బ్యాంకు ఖాతాల్లో జమవుతుందన్నారు. ఇంటి స్థలమే కాకుండా ఇల్లు కూడా మంజూరు చేయనున్నట్లు తెలిపారు. వ్యవసాయ భూమి, ఉద్యోగం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. పిల్లల చదువుకు అవసరమైన సహాయం చేయనున్నట్లు వెల్లడించారు. అడిషనల్ ఎస్పీ పి.శ్రీనివాస్ మాట్లాడుతూ శృంగవృక్షం, తొండంగి గ్రామాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికే 11 మందిని అరెస్టు చేశామని, విచారణ జరుగుతోందని, ఇంకా ఎవరైనా ఉంటే వారిని కూడా అరెస్టు చేయనున్నట్లు తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పెదపాటి, అమ్మాజీ సాంఘిక సంక్షేమ శాఖ జేడీ జె.రంగలక్ష్మీదేవి పాల్గొన్నారు.

## కేంద్ర కారాగారంలో 108 సేవలు

**కంబాలచెరువు:** రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో జైళ్లశాఖ డీఐజీ రవికిరణ్ సహకారంతో 108 సేవలు ప్రారంభించినట్లు ర డివిజన్ మేనేజర్ జి.ఆదిత్య శుక్రవారం తెలిపారు. కారాగారంలో వారం రోజులూ, 24 గంటల నిరంతర సేవలు అందించే విధంగా ఏర్పాటు చేశామన్నారు. దీనిని కారాగారంలో నిర్వర్తించేందుకు 108 నూతన కార్యాలయాన్ని జైలు సూపరింటెండెంట్ రాజారావు, డాక్టర్ కోమలి చేతుల మీదుగా ప్రారంభించామన్నారు.